THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 | 100106 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 309 ** హైదరాబాద్, శుక్రవారం, 26-11-1965 ** 4 పేజీలు 7 పైసలు

25 రూ॥ బహుమతి

ఈ దిగువ గుర్తులు గల గుడ్డము ఆచూకీ తెలిపిన వారికి 25 రూ॥ బహుమతిగా యివ్వబడును. గుర్తులు ఎరుపు తెలుపు గలది. మూడు కాళ్ళు తెలుపు ముఖముపై తెల్లని చారలు. మొగగుడ్డము 5 జానలపై ఎత్తుగలది.

అడ్రసు:
N. నారాయణరెడ్డి
P.O. మనుమళ్ళ
Via: వర్గి, హైదరాబాద్ జిల్లా.

25 రూ॥ బహుమతి

ఈ దిగువ గుర్తులు గల ఆవు (కరవు) ఆచూకీ తెలిపిన వారికి 25 రూ॥ బహుమతిగా యివ్వబడును. గుర్తులు ఎరుపు తెలుపు గలది. చక్కటి కళ్ళు ముందటి కమకాలు అర్ధపై బాతలు, ఎడమదొడపై గాయపుమచ్చలు గలవు.

అడ్రసు
ఎ. రామరెడ్డి
P.O. మనుమళ్ళ
Via: వర్గి, హైదరాబాద్ జిల్లా.

పాకిస్తాన్‌కు వివిధ దేశాల నుండి ఆయుధ సామగ్రి

న్యూఢిల్లీ, నవం 25

పాకిస్తాన్‌కు టర్కీ, ఇరాన్, పోర్చుగల్, జోర్డాన్, ఇండోనీషియా, థైలాండ్ నుండి ఆయుధ సామగ్రి నిరంతరంగా అందుతున్నదని విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందింది.

భారత దేశంలో ఇటీవల జరిగిన పోరాటంలో పాకిస్తాన్ పక్షపడిన ఆయుధ సామగ్రిని ఈ విధంగా భర్తీ చేసుకుంటున్నది. పాకిస్తాన్‌కు అవసరమైన ఈ ఆయుధ సామగ్రిని కొనుక్కొనడానికి అవసరమైన విదేశీమారక ద్రవ్యాన్ని సౌదీ అరేబియా ఇస్తున్నది. పోర్చుగల్ నాటో కూటమి ద్వారా లభించిన ఆయుధ సామగ్రిని పెద్ద మొత్తంలో అమ్మినదట. ఇరాన్, టర్కీలు ఆధికారికంగా పైకి చెప్పకున్నా రహస్యంగా పాకిస్తాన్‌కు పూర్తి మద్దతు ఇస్తున్నాయి.

ప్రెసిడెంట్ మికోయాన్‌కు ఆర్డరు ఆఫ్ లెనిన్ బహూకరణ

మాస్కో, నవం 25

సోవియట్ రష్యా అధ్యక్షులు అనాస్టాస్ మికోయాన్ 70వ జన్మదినోత్సవ సందర్భంలో సుప్రీంసోవియట్ ప్రెసిడియమ్ (పార్లమెంటు) ఆయనకు ఆర్డర్ ఆఫ్ లెనిన్ అనే అవార్డును ఇచ్చారని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

సోవియట్ యూనియన్‌లో ఉన్నతమైన ఈ బహుమతిని ప్రెసిడెంట్ మికోయాన్ కమ్యూనిస్టు పార్టీకి, రష్యాదేశానికి చేసిన గొప్ప సేవలను గురించి తూ ప్రకటించబడిందని టాస్ వార్తాసంస్థ విడుదల చేస్తున్నది.

మళ్ళీ భద్రతాసంఘానికి నేడే ఉంథాంట్ నివేదిక

న్యూయార్క్, నవంబరు 25

నవంబరు 5న భద్రతా సంఘము శాంతించిన తీర్మానము ప్రకారము ఇండో-పాక్ సైన్యాల ఉపసంహరణ ప్రయత్నాలకు మూడువారాలాగడువు నేటితో ముగుస్తున్నందున రేపు సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ భద్రతా సంఘానికి తన నివేదిక సమర్పించనున్నాడు.

ఆ తీర్మానము ప్రకారము ఇంత వరకూ సైన్యాల ఉపసంహరణలను గురించి చర్చించేందుకు ప్రతినిధుల కమిషన్ కూడా జరుగలేదు. రేపటి నివేదికలో ఉథాంట్ యుద్ధ విరమణ ఉల్లంఘనల నిలువుదలను కోరుతూ చేసిన తీర్మానాల ఫలితము గురించి కూడా కొత్త సమాచారము అందజేస్తాడనుకుంటున్నారు.

భద్రతా సంఘము సమావేశమై ఈ నివేదికను చర్చించే అవకాశమేమీ కనిపించడములేదు.

క్రాంగోలో కసావుబూకు పదవీ భ్రష్టత

జనరల్ మొబుటుచే విప్లవం: కర్నల్ ములాంబా ప్రధానిగా నియామకం

లియోపాల్డ్‌విల్, నవం 25

కాంగో సైనిక ప్రధానాధికారి జనరల్ జోసఫ్ మొబుటు ప్రెసిడెంటు కసావుబూకును పదవీ భ్రష్టునిచేసి తన నాయకత్వంలో సైనిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

నేడు జరిగిన ఈ రక్తపాత రహిత విప్లవ సమాచారం లియోపాల్డ్‌విల్లి రేడియో నుండి ప్రసారం చేయబడినది.

కసావుబూకు, పోంబెకు మధ్య ఏర్పడిన రాజకీయ కలహాల వల్ల కాంగో దద్దరిల్లి పోతున్న పరిస్థితిలో కానీ విప్లవం జరిపానని కాను అధికారములో ఐదేళ్ళు ఉంటానని జనరల్ మొబూటు విలేఖరులకోసి జరిపి ప్రకటించాడు కూడా. తన పదిభుజముగా ఉంటున్న కర్నల్ లియోనార్డు ములాంబాను కాంగో ప్రధానిగా అతడే నామినేటు చేశాడు.

ఈ అధికారపు మార్పు ప్రశాంతంగా జరిగిందని లియోపాల్డ్‌విల్ నగరము ప్రశాంతముగానే ఉన్నదని తెలుస్తున్నది. ప్రజాదేశేటి ప్రభుత్వ వ్యతిరేక విప్లవాన్ని అణచివేసిన వారు మినహా అందరు రాజకీయ ఖయిదీల్ని జనరల్ మొబూటు వదిలి పెట్టదలిచాడు. కాంగో అధ్యక్ష ఎన్నిక రద్దు చేయబడింది. 14 నెలలనుండి గృహ నిర్బంధములో ఉన్న ప్రతిపక్ష ముఖ్యుడు గిజెంగా విడుదలైనాడు. పాతమంత్రి వర్గములోని వారెవ్వరూ నిర్బంధింపబడలేదు. కసావుబూ సురక్షితంగానే ఉంటారని మొబుటూ హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో కాటక స్థితిగతుల పట్ల కేంద్రం నిర్లక్ష్య వైఖరి

ముఖ్యమంత్రి విభ్రాంతి

హైదరాబాదు, నవంబరు 25

దేశంలో పలుప్రాంతాలలో కాటక పరిస్థితుల జాడికాలిస్తూ మంగళవారం నాడు లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ టి.టి.కృష్ణమాచారి ఆంధ్రప్రదేశ్‌ను వదిలివేసినందుకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆశ్చర్యం వ్యక్తపరిచారు.

శాసన మండలిలో నేడు ప్రస్తావన తేలింది. రాష్ట్రములో పలుచోట్ల కాటక పరిస్థితులేర్పడి ఉండగా శ్రీ టి.టి.కె. ఎందుకు గమనించలేదో ప్రతిపక్ష మీద వదిలివేశారో తన కర్థం కావడము లేదని ముఖ్యమంత్రి అన్నారు.

త్వరలోనే ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళనున్నారని అప్పుడు రాష్ట్రంలో కాటకస్థితిగతుల్ని గురించి స్వయంగా వివరాలు అందజేయగలరని ఆహార మంత్రి శ్రీ ఎస్. సుబ్బారెడ్డి తెలిపారు.

ఇదే వ్యవహారం అసెంబ్లీలోకూడా ప్రస్తావనకు వచ్చిందిగాని అప్పట్లో ముఖ్యమంత్రిగాని, ఆహారమంత్రిగాని ఏమీ ప్రకటనలు చేయలేదు.

ప్రణాళికేతర దిగుమతులకై రష్యా, జెకోస్లావేకియా సహాయం

లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ టి.టి.కె. వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 25

ప్రణాళికాబద్ధమైన ప్రాజెక్టులకు సంబంధించకుండా దేశానికి అవసరమయ్యే దిగుమతులనిమిత్తం రష్యా, జెకోస్లావేకియాలు అదనపు ఆర్థిక సహాయాన్ని పరపతిని కల్పించగలవు. రానున్న మాసాలలో సాంకేతిక దర్యాప్తు నిమిత్తం జరిగిన తరువాత సహాయం ఎంత లభించేదీ తేల్చబడుతుందని ఈవేళ లోకసభలో కేంద్రార్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి ప్రకటించారు.

సోవియట్ రష్యా తన పంచవర్ష ప్రణాళిక తయారు చేసుకోవస్తున్న 1966 మార్చినాటికి అది ఇచ్చే ఆర్థిక సహాయాన్ని గురించిన దస్త్రాలు పూర్తి అవుతుందని శ్రీ టి.టి.కె. తెలిపారు. రష్యా సహాయంతో నాలుగో ప్రణాళిక పరిధి దాటి కూడా ప్రాజెక్టులు చేపట్టే వీలుండగలదని ఆయన చెప్పారు.

నేడు లోకసభలో శ్రీ టి.టి.కె. తన రష్యా, జెకోస్లావేకియా దేశాల పర్యటన ఫలితాంశాలను క్రోడీకరించి తెలియజేశారు. ఇండియా-రష్యాల మధ్య ఐదేళ్ళ వాణిజ్య ఒప్పందానికి కూడా డిసెంబరులో చర్చలు మొదలవుతాయని ఆయన ప్రకటించారు. జెకోస్లావేకియాకు సప్లయిచేయవలసిన కొన్ని వస్తువుల్ని భారతదేశములో తయారుచేసే విషయమై ఇండో-జెక్ ఉన్నతాధికారస్థాయి సంప్రదింపుల సంఘంకూడా త్వరలో ఏర్పాటవుతుందని ఆయన పేర్కొన్నారు.

శ్రీ టి.టి.కె. లోకసభలో నేడాన ప్రశ్నకు జవాబిస్తూ 1965 మార్చి 31 నాటికి ఆదాయం పన్ను బకాయిలు 193.40 కోట్లున్నదని 64-65లో వసూలైన బకాయిలు 58.25 కోట్లు అని తెలియజరిచారు.

వేద్యరంగంలో యాంత్రిక వ్యవసాయము ప్రవేశపెట్టడానికి, సాంకేతిక విద్యావ్యాప్తికి కూడా రష్యానుండి సహాయం పొందాలని భారత ప్రభుత్వం భావిస్తున్నట్లు, కాను అవసరాలపై కూడా చర్చలు జరిపినట్లు శ్రీ టి.టి.కె. తెలిపారు. రష్యా సహాయం గణనీయముగా మన అవసరాలకు అనుగుణంగా కొనసాగుతున్నట్లాయన చెప్పారు.

శాసన సభలో సి.ఐ.డి.

హైదరాబాదు, నవంబరు 25

నేడు శాసనసభలో ప్రశ్నల కాలం ముగియగానే కొంత సంచలనం చెలరేగింది. సభ సమావేశాన్ని ప్రారంభించే ముందు ఒక సి.ఐ.డి. వచ్చి సభలోని ప్రతిపక్షసభ్యుల స్థానాలకు తనకు కనిపించేయాడని, సభాపతి ఆ సి.ఐ.డి.ని తనకు తోనము అనమతించారా అని కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ వంశా సత్యనారాయణ సభాపతిని అడిగారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి):-చివరికి స్పీకర్ సీటును కూడా వారు తనఖీచేస్తుండగా కాను చూశానని అన్నారు.

స్పీకరు సమాధానమిస్తూ తనకు ఆ విషయం గురించి ఏమీ తెలియదని, తనకు తెలియకుండా అలాంటి పని జరుగకూడదనిఅన్నారు. వెంటనే ప్రతిపక్ష సభ్యులు చాలామంది ఒకరివెంట ఒకరులేచి ప్రశ్నలవర్షం కురిపించడం ప్రారంభించినప్పుడు సభలోనుండి ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిష్క్రమించారు.

ఈ లాంటి విషయాలు ముఖ్యమంత్రికి తప్పక తెలిసివుంటాయని, ఆయన ఉదాసీనత వల్ల ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వెళ్ళిపోయారని ఒక సభ్యుడు స్పీకర్ దృష్టికి తీసుకవచ్చారు.

ముఖ్యమంత్రిని మీరుజరాటంలో పడేస్తున్నారని ఆయన చల్లగా వెళ్ళిపోయారని స్పీకర్ వ్యాఖ్యానించారు.

ఆ తర్వాత ముఖ్యమంత్రి వెంటనే శాసన సభలోకి పునఃప్రవేశించారు. కాను ప్రశ్నలకాలం అయిపోగానే మరో సభ (కౌన్సిల్)లో పనివుండడము వల్ల వెళ్ళానని ఆ సీట్లను వెకడము గురించి మనమంతా విజ్ఞాంతనని ముఖ్యమంత్రి అన్నారు.

అప్పుడు స్పీకర్ మరుసటిరోజు పై చర్చను ప్రారంభించారు.

ఉత్తర సిక్కింలో మళ్ళీ చైనా సైనికుల దురాక్రమణ యత్నం

న్యూఢిల్లీ, నవంబరు 25

ఉత్తర సిక్కింలో జొంగోకు ఆగ్నేయముగా ఉన్న ప్రదేశములోకి 1500 గజాలవరకు 40మంది సాయుధ చైనా సైనికులు నిన్న చొచ్చుకు వచ్చారు. భారత గస్తీదళము వారిని ముందుకు రావద్దని హెచ్చరించినా వారు వినలేదు. మన గస్తీదళము కాల్పులు ప్రారంభించినాక వారు తిరిగి టిబెటులోకి వెళ్ళిపోయారు.

ఇదే ప్రదేశములో మూడు దినాల క్రితము చైనా సైనికులు చొచ్చుకు వచ్చి ఉన్నారు.

ఈ సంఘటనలపట్ల భారత ప్రభుత్వం చైనాకు నిరసన వ్రాయము అందజేసింది.

ఉరీ-పూంచ్‌ల మధ్య రోడ్డు నిర్మాణం

శ్రీనగర్, నవంబర్ 25

జమ్మూ-కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ జి. యం. సాదిక్ నిన్నటి దినము పాకిస్తాన్ కాశ్మీరు వంతెనవద్ద ఉరీ-పూంచ్ రోడ్డు ప్రారంభోత్సవము జరిపారు.

ఉరీ-పూంచ్‌లను కలుపు ఈరోడ్డు సైనిక ఇంజనీర్లు రాత్రింబవళ్ళు పనిచేసి చాల త్వరితగతిలోనే నిర్మించారు.

కాశ్మీరు వంతెనవద్ద జవాన్‌లనుద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సైన్యానికి సంబంధించిన ఇంజనీర్లు సాధించిన ఈఘన విజయానికి వారిని అభినందించారు.

బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం సన్మాన విందుల బాయికాట్

నాగపూర్, నవం 25

మహారాష్ట్ర శాసన సభ, శాసన మండలులలోని ప్రతిపక్ష సభ్యులు నగరానికి వస్తున్న 7గురు సభ్యుల బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం గౌరవార్థము స్పీకర్, మండలి అధ్యక్షుడు ఏర్పాటుచేసిన విందులు ఇతర సమావేశాలను బాయికాట్ చేయ నిశ్చయించారు.

మూడు యూనివర్సిటీల బిల్లులకు ఆమోద ముద్ర

శాసనసభలో తీవ్ర ప్రాతికూల్యం చూపి ప్రతిపక్షాల వాకౌట్

హైదరాబాద్, నవంబరు 25

ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు మూడు విశ్వవిద్యాలయాల వివాదాస్పదమైన సవరణబిల్లులను ప్రతిపక్షసభ్యులతీవ్రప్రతిఘటనల మధ్య ఆమోదించింది. ప్రతిపక్షాలు సభనుండి వాకౌటు చేశాయి.

ఈబిల్లుల ద్వారా ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్‌లను ఇకనుండి గవర్నర్ నియమిస్తారు. విశ్వవిద్యాలయ బోధన శాఖ, విద్యా విధానాలలో ప్రభుత్వ సలహా పోస్టు గ్రాడ్యుయేటు సెంటర్‌ల స్థాపన, యూనివర్సిటీ ఉపాధ్యాయులు ఇతర ఉద్యోగుల సర్దుబాటు కండిషన్‌లను వగైరాలను క్రమబద్ధము చేసేందుకు ప్రభుత్వానికి అధికారము సంక్రమిస్తున్నది.

నిన్న శాసనమండలిలో కూడా ఈ బిల్లుల ఆమోదం జరిగినపుడు ప్రతిపక్షాల సభ్యులు వాకౌట్ చేసిన విషయం పాఠకులకు విదితమే. ఈరోజు శాసన సభలో ప్రతిపక్ష సభ్యులు ఈ బిల్లులు విశ్వవిద్యాలయాల స్వతంత్రతను ప్రతిపత్తిని హరిస్తున్నాయని ప్రభుత్వము విశ్వవిద్యాలయానివర్సిటీలను ప్రభుత్వ శాఖలుగా మార్చివేసిందని నిశితముగా విమర్శించారు.

విద్యామంత్రిపక్షాన వ్యాయశాఖా మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ఈ బిల్లులను ప్రవేశపెడుతూ యూనివర్సిటీల స్వతంత్రతకు ప్రభుత్వం పాటుపడుతుందని, సమయానుకూలముగా అవసరమైతే సవరణలు తెస్తామన్నారు. ఈ బిల్లులను రాష్ట్రంలోని సమస్త విద్యావేత్తలను, మూడు యూనివర్సిటీల వైస్‌ఛాన్సలర్లను సంప్రదించిన తర్వాతనే ప్రభుత్వంకూడా పొందించినదనీ యన స్పష్టీకరించారు.

అసెంబ్లీ నేడు రెండుమార్లు సమావేశమై మూడు బిల్లులను ఆమోదించింది. మొదటి ఆంధ్ర యూనివర్సిటీ సవరణబిల్లు చర్చ మొదలవగానే ప్రతిపక్షసభ్యులు వరుసగా సవరణలు ప్రవేశపెట్టడం అన్నీ వీగిపోయాయి.

వ్యాయశాఖా మంత్రి సాయంత్రం సమావేశంలో చివరకు సమాధానముగా 45 నిమిషాలపాటు ప్రసంగించారు. ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాయింటు దగ్గర కలుగజేసుకొని అభ్యంతరాలు లేవదీశారు.

రాష్ట్ర విశ్వవిద్యాలయాల పట్ల ప్రజలు తమ విశ్వాసాన్ని కోల్పోవడం గురించి తీర్మానంలో పేర్కొనడం వ్యక్తిపూజనువ్యక్తంచేస్తుందని డా॥ నాయుడు అభ్యంతరం తెలిపారు.

శ్రీ పి.వి. రామారావుగారి మాట్లాడుతూ భారతదేశం ఆటంబాంబును తయారుచేయాలనికంకోటిసైన్యాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎ. సీతారామరెడ్డి మాట్లాడుతూ అనివార్య సైనిక శిక్షణను ప్రవేశపెట్టాలని రక్షణ ఖర్చుల కోసం సినిమా, సిగరెట్లపై అధికంగా పన్నులను విధించాలని సూచించారు.

శ్రీ అనదాశివన్ ప్రసంగిస్తూ పాకిస్తాన్ దురాక్రమణ సందర్భములో రష్యాభారత్‌కు చేసిన సహాయాన్ని తీర్మానంలో పేర్కొనాలని అన్నారు.

సాయుధ దళాల కుటుంబాల పట్ల ప్రభుత్వం బాధ్యతనుగుర్తించాలని శ్రీ పి. రామమూర్తి విజ్ఞప్తి చేశారు.

తీర్మానంలో రష్యన్ సానుభూతి ప్రసక్తి వుండకూడదని శ్రీ వై.సి.రంగారెడ్డి వ్యతిరేకించారు.

(చివరి పేజీ చూడుడు.)

నేపాల్ రాజ దంపతుల రాక

25 దినాలు భారత పర్యటన

న్యూఢిల్లీ, నవంబరు 25

నేపాల్ రాజు మహేంద్ర, రాణి రత్న ఈవేళ పాలం విమానాశ్రయం చేరుకోగానే రాజోచిత స్వాగతము ఇవ్వబడింది. నేపాల్ రాజదంపతులు భారత దేశములో 25 దినాల పాటు పర్యటిస్తారు.

నేపాల్ రాజు విమానాశ్రయములో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్, ప్రధాని శ్రీ శాస్త్రి స్వాగత మిచ్చారు. ఇల్యూషిన్ విమానమునుండి రాజదంపతులు దిగగానే 30 శతఘ్నులు పేలాయి. విమానాశ్రయములో చేరిన ప్రముఖులు, ప్రజలు హర్షధ్వానాలుచేశారు.

విమానాశ్రయములోస్వాగతసన్నాహాలోపన్నాపాలు పూర్తి అయినవిమ్మట డాక్టరు రాధాకృష్ణన్, శ్రీ శాస్త్రిలో కలిసి రాష్ట్రపతి భవన్‌కువెళ్ళారు.

నిర్బంధ సైనిక శిక్షణ, ఆటంబాంబు తయారీ

శాసనమండలిలో జవాన్లకు శ్రద్ధాంజలి సమర్పిస్తూ పలువురి అభ్యర్థన

హైదరాబాద్, నవం 25

పాకిస్తాన్ దురాక్రమణపై ప్రభుత్వము ప్రవేశపెట్టిన అధికార తీర్మానాన్ని నేడు శాసనమండలి అయిదు గంటలపాటు చర్చించినతర్వాత ఏకగ్రీవంగా పాకిస్తాన్ దుష్పరిణామను సభ్యులు ఖండించారు.

అత్యవసర పరిస్థితిలో అఖండ భారతదేశాన్ని అమలు పర్చాలని, ఆటంబాంబును తయారు చేయాలని, 18-26 సంవత్సరాలమధ్య వున్న ప్రజలందరికీ అనివార్యంగా సైనికశిక్షణ ఇవ్వాలని మండలిలో సభ్యులు సూచించారు.

యుద్ధ క్షేత్రంలో వీరోచితంగా పోరాడిన మన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ శత్రువును ఎదుర్కొడానికి రాష్ట్రప్రజలు, రాష్ట్రప్రభుత్వం ప్రధానమంత్రికి సర్వవిధాల సహాయపడి దేశం యొక్క ప్రాదేశిక సమగ్రతను సంరక్షించగలరని తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ తీర్మానముపై డా॥ యస్. గోవిందరాజులు నాయుడు ప్రసంగిస్తూ అత్యవసరపరిస్థితులలో అఖండ భారతరాష్ట్రాంగానికి అమలుపర్చవలసిందని, పరిహార్దు ప్రాంతాలలోని ప్రజలు చేసిన త్యాగాలగురించి తీర్మానంలో ప్రస్తావించకపోవడం వల్ల ఆయన తమ విచారాన్ని వెలిబుచ్చారు. ప్రజలు తమ విద్యార్థి యూనివర్సిటీలను ప్రభుత్వ శాఖలుగా మార్చివేసిందని నిశితముగా విమర్శించారు.

విద్యామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ఈ బిల్లులను ప్రవేశపెడుతూ యూనివర్సిటీల స్వతంత్రతకు ప్రభుత్వం పాటుపడుతుందని, సమయానుకూలముగా అవసరమైతే సవరణలు తెస్తామన్నారు. ఈ బిల్లులను రాష్ట్రంలోని సమస్త విద్యావేత్తలను, మూడు యూనివర్సిటీల వైస్‌ఛాన్సలర్లను సంప్రదించిన తర్వాతనే ప్రభుత్వంకూడా పొందించినదనీ యన స్పష్టీకరించారు.

అసెంబ్లీ నేడు రెండుమార్లు సమావేశమై మూడు బిల్లులను ఆమోదించింది. మొదటి ఆంధ్ర యూనివర్సిటీ సవరణబిల్లు చర్చ మొదలవగానే ప్రతిపక్షసభ్యులు వరుసగా సవరణలు ప్రవేశపెట్టడం అన్నీ వీగిపోయాయి.

వ్యాయశాఖా మంత్రి సాయంత్రం సమావేశంలో చివరకు సమాధానముగా 45 నిమిషాలపాటు ప్రసంగించారు. ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాయింటు దగ్గర కలుగజేసుకొని అభ్యంతరాలు లేవదీశారు.

రాష్ట్ర విశ్వవిద్యాలయాల పట్ల ప్రజలు తమ విశ్వాసాన్ని కోల్పోవడం గురించి తీర్మానంలో పేర్కొనడం వ్యక్తిపూజనువ్యక్తంచేస్తుందని డా॥ నాయుడు అభ్యంతరం తెలిపారు.

శ్రీ పి.వి. రామారావుగారి మాట్లాడుతూ భారతదేశం ఆటంబాంబును తయారుచేయాలనికంకోటిసైన్యాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎ. సీతారామరెడ్డి మాట్లాడుతూ అనివార్య సైనిక శిక్షణను ప్రవేశపెట్టాలని రక్షణ ఖర్చుల కోసం సినిమా, సిగరెట్లపై అధికంగా పన్నులను విధించాలని సూచించారు.

శ్రీ అనదాశివన్ ప్రసంగిస్తూ పాకిస్తాన్ దురాక్రమణ సందర్భములో రష్యాభారత్‌కు చేసిన సహాయాన్ని తీర్మానంలో పేర్కొనాలని అన్నారు.

సాయుధ దళాల కుటుంబాల పట్ల ప్రభుత్వం బాధ్యతనుగుర్తించాలని శ్రీ పి. రామమూర్తి విజ్ఞప్తి చేశారు.

తీర్మానంలో రష్యన్ సానుభూతి ప్రసక్తి వుండకూడదని శ్రీ వై.సి.రంగారెడ్డి వ్యతిరేకించారు.

(చివరి పేజీ చూడుడు.)

అదనపు భూమి శిస్తు చట్టం

రెవెన్యూమంత్రి రాజీనామా ఇవ్వాలని శ్రీవావిలాల డిమాండు

శాసనసభలో 9మంది ప్రతిపక్ష సభ్యుల ప్రత్యేక తీర్మానంపై చర్చ

హైదరాబాదు, నవం 25

అదనపు భూమిశిస్తు చట్టం-1962 చెల్లనేరదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పునిచ్చిన దృష్ట్యా కుంభకర్ణ మొత్తమూ లేదా కనీసం రెవెన్యూ మంత్రియినా రాజీనామా ఇవ్వాలని నేడు శాసనసభలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) డిమాండు చేశారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఈ అదనపు భూమిశిస్తు బిల్లును ప్రవేశపెట్టినందుకైనా రెవెన్యూ మంత్రి బాధ్యత వహించాలని ఆయన అన్నారు. ఈ బిల్లు ఆమోదించబడినపుడు అన్నాడు ప్రతిపక్ష సభ్యులు, యు.డి.యఫ్. సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.

అదనపు భూమిశిస్తు చట్టముపై హైకోర్టు తీర్పు దృష్ట్యా, రెవెన్యూ మంత్రి దృష్టి వాకర్షిస్తూ ఒక ప్రత్యేక తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి తొమ్మిదిమంది శాసనసభ్యులు నోటీసు ఇచ్చారు.

ఈ తొమ్మిదిమంది సభ్యులలో నలుగురు కమ్యూనిస్టులు, ఇద్దరు ఇండిపెండెంటులు, మరోముగ్గురు వరుసగా నేషనల్ డెమొక్రాట్సు, స్వతంత్ర సోషలిస్టుపార్టీకి చెందినవారు. పై తీర్మానంపై మాట్లాడుతూ శ్రీ వావిలాలమంత్రి రాజీనామాను డిమాండు చేశారు.

ఈతీర్మానాన్ని ప్రవేశపెట్టిన సభ్యులలో ఒకరైన శ్రీ టి.కె. ఆర్. శర్మ (యస్.యస్.పి) మాట్లాడుతూ హైకోర్టు మొత్తం శిస్తుచట్టం చెల్లనేరదని తీర్పు ఇచ్చిన దృష్ట్యా అదనపు శిస్తును వసూలు చేయడములో పాటు అసలు భూమిశిస్తు వసూలు కూడా హైకోర్టుతీర్పునకు వ్యతిరేకంకాగలదని హెచ్చరించారు.

శ్రీ కె. గోవిందరావు, శ్రీ మోహన రావు (కమ్యూ) మాట్లాడుతూ హైకోర్టు తీర్పువచ్చినతర్వాత కూడా కొన్నిజిల్లాలలో అదనపులెవీని వసూలు చేయడం జరిగిందని, ఆ శిస్తు వసూలు చేసిన వ్యక్తులకూడా కోర్టు ధిక్కరణ నేరానికి గురి కాగలదని, ప్రస్తుతం హైకోర్టు తనతీర్పు ద్వారా ప్రజాభిప్రాయానికివిరుద్ధంగా ఆమోదించబడినశిస్తు చట్టాన్ని రద్దుచేసి రైతులకు న్యాయం చేకూర్చిందని అన్నారు.

రెవెన్యూమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి తీర్మానానికి సమాధానమిస్తూ హైకోర్టుతీర్పుకువ్యతిరేకంగా ప్రభుత్వం సుప్రీంకోర్టుకు ఒక అపీలును పెట్టుకుందని, ప్రస్తుతం అదనపు శిస్తు వసూలును కొనసాగించడానికైనా సుప్రీంకోర్టునుండి ప్రత్యేకఆదేశాలు పొందడానికి ప్రభుత్వంఆలోచిస్తున్నదనిచెప్పారు.

సభ్యులు చెల్లదించినవిధంగా కొన్ని జిల్లాలలో అదనపుశిస్తు వసూలు కోర్టు తీర్పుతర్వాతకూడా జరిగిన సమాధానము తమకుఅందలేదని కోర్టు తీర్పును ధిక్కరిస్తూ అలాంటి వసూలు జరగదని మంత్రి హామీ ఇచ్చారు.

1962 అదనపు భూమి శిస్తు చట్టం ఆమోదించబడకముందు అమలులో వున్న శిస్తుల సమసరించిమాత్రమే శిస్తు వసూలు చేయవలసిందని ప్రభుత్వం అడ్వొకేట్ జనరల్‌ను సంప్రదించిన తర్వాత సలహా ఇచ్చినట్టు రెవెన్యూ మంత్రి స్పష్టీకరించారు. 1957 సర్ ఛార్జీ చట్టాన్ని అనుసరించి సర్ ఛార్జీని వసూలుచేయడం చట్టవిరుద్ధం కాదని ఆయన చెప్పారు.

తూహి మేరి జిందగి



తా: కీ-మాతన పటులు: దేవ్ ముఖర్జి, నివేదిత, సలోమి, దర్శన్, లతాసిన్హ, అమర్, జాగీర్దార్,

నిర్మాత: ఎస్. ముఖర్జి
రచన, సంగీతం, దర్శకత్వం: రోనోముఖర్జి

అశోక్ హైదరాబాద్
ప్యారడైజ్ సికింద్రాబాద్

నేడు, రేపు ఆదివారం 4 ఆటలు:
11-30, 2-45, 6-00, 9-30

—మ్యూజికల్ ఫిలిమ్స్ రిలీజ్

ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్
బ్రాంచీని
షాపూర్ నందు

(గుల్బర్గాజిల్లా: మైసూర్ స్టేట్)

29-11-1965 తేదీన ప్రారంభించబడును

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
హైదరాబాద్ ఆంధ్ర

పి. సీతాపతిరావు
జనరల్ మేనేజర్

22 వ సంయుక్త వారం

ఆటలు: 2-00, 6-00, 9-45.
మువీస్ (ప్రైవేట్ లిమిటెడ్) లిమిటెడ్.

నేడే ప్రారంభం
రాహత్ మహల్
ముషీరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

హాల్దియాలో నూనె శుద్ధి కర్మాగారం స్థాపన

[illegible] వరకు సంప్రదింపులు [illegible] యనిపించనా

న్యూఢిల్లీ, నవం 26

హాల్దియాలో నూనెశుద్ధికర్మాగార స్థాపనకై సంప్రదింపులు 1966 జనవరి 31లోగా పూర్తికాగలవని నేడు లోక సభలో ప్రశ్నోత్తరాల సమయమందు పెట్రోలియం మరియు కెమికల్స్ మంత్రి పమురాయూన్ కబీర్ తెలిపారు. పి. ఆర్. చక్రవర్తి వేసిన ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ జర్మన్ అమెరికన్ సంస్థల సముదాయం ఒక రుమేనియా సంస్థ ఒక ప్రాంచి సంస్థ ఈ మూడింటితో సంప్రదింపులు జరుగుతున్నాయని దిగుమతిచేసుకునే కూడా యిల్ హాల్దియాలో ఏర్పరచే కర్మాగారంలో శుద్ధి చేయబడుతుందని తెలిపారు.

బీహార్‌లోని బరౌనీ నూనె శుద్ధి కర్మాగారం హాల్దియా కర్మాగార నిర్మాణం వల్ల మూతపడదని ఈ రెంటి అవసరం ఉన్నదని కబీర్ మరొక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఏడు సంవత్సరాలలోగా నూనెశుద్ధి కర్మాగారాల స్థాపనలో మన దేశము స్వయం సమృద్ధం కాగలదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఎరువుల అవసరాలు

పూర్తిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని వివరణ

హైదరాబాద్, నవం 25

ఆంధ్రప్రదేశ్‌కు ఆరు లక్షల టన్నుల ఎరువులు కావాలి. ఇందులో 1.75 లక్షల టన్నుల ఎరువులు మాత్రమే లభించాయి. వ్యవసాయమంత్రి ఎ. నీ. సుబ్బారెడ్డి నేడు శాసన సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ సమాచారాన్ని తెలిపారు.

రెండవ పంటకై అమోనియం సల్ఫేట్ యూరియ ఎరువులు లేకపోతులు చాలా ఇబ్బందిపడుతున్నారని ఎరువుల సరఫరా పరిస్థితి ఇదే విధముగా ఉంటే ఆహార ఉత్పత్తి ఇంకా తగ్గగలదని పలువురు సభ్యులు తమ అందోళనను వ్యక్తం చేశారు. కేంద్రం నుండి ఎక్కువ ఎరువుల సంపాదించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వచ్చే ఎరువులు సకాలంలో అందింపబడుతాయని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు. ఎరువుల సరఫరాలనుత్వరిత పరచడానికై బొంబాయి సిండికేట్, దాస్, కాకినాడ, మచిలీపట్నాలకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పంపిందని గూడా వీరు సూచించారు.

చాంద్ర విశ్వావసు సం॥
మార్గశిర శుద్ధ తదియ
వ 12-24 పూర్వాషాఢ పూర్తి
నా॥ 4-51 మొ॥ 6-36 వరకు
(శాలివాహన శకము: 5-9-1887)
26-11-1965 శుక్రవారము

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
26 నవంబరు 1965 శుక్రవారం

రష్యా సూచన

—o—

భారత ప్రధాన మంత్రి, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ తాష్కెంటులో సమావేశము కావలెనని సూచించుచు రెండు మూడు రోజుల క్రిందట రష్యా మరొక సందేశాన్ని పంపినదని మన ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి మొన్న రాజ్యసభలో విదేశ వ్యవహారాల చర్చ సందర్భముగా మాట్లాడుచు వెల్లడించినారు. రాజ్యసభలో విదేశ వ్యవహారాల మీద చర్చ జరిగిన సందర్భములో మాట్లాడుచు ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి తమ ప్రసంగములోని అత్యధికమైన భాగాన్ని భారత – పాకిస్తాన్ సంబంధాల మీదనే కేంద్రీకరించినారు. తమ ప్రసంగములో అలీన విధానాన్ని మరొకసారి గట్టిగా సమర్థించడముతోపాటు ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి చైనా ప్రమాదాన్ని గూడా ప్రస్తావించినారు. పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో సమావేశాన్ని గురించి, మన ఉత్తర సరిహద్దుల మీద చైనా ప్రమాదాన్ని గురించి ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి రాజ్యసభలో వెల్లడించిన విషయాలు చాల ముఖ్యమైనవని చెప్పక తప్పదు.

భారత ప్రధాన మంత్రి; పాకిస్తాన్ అధ్యక్షుడు తాష్కెంట్‌లో సమావేశము కావలెనని రష్యా చేసిన ప్రతిపాదనను మాము సూత్రప్రాయముగా అంగీకరించడము జరిగినదని, అయితే యీ సమావేశము యెప్పుడు జరుగవలెనను విషయము యింకను నిర్ణయము కాలేదని ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి రాజ్యసభలో తెలిపినారు. కాని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి కోరుచున్నట్లు ఒక కాశ్మీరు సమస్యను గూర్చి చర్చించడానికే యీ సమావేశము జరుగడానికి వీలులేదని, భారత - పాకిస్తాన్ సంబంధాలను మెరుగు పరచడానికి యిదొక్కటే మార్గమన్న పాకిస్తాన్ దృక్పథము విచిత్రమైనదని, యీ దృక్పథాన్ని మనము యెంత మాత్రము అంగీకరించలేమని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి స్పష్టీకరించినారు. ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి చేసిన యీ స్పష్టీకరణ క్రొత్తది కాదు; యింతకు కొద్దిరోజుల ముందు మధ్యాసియలో సోవియట్ తాష్కెంటు సమావేశపు ప్రతిపాదనను గూర్చి మాట్లాడినపుడు గూడా శ్రీ శాస్త్రి యిదే అభిప్రాయాన్ని వెల్లడించినారు. ఎన్నో సంవత్సరాల క్రిందటి నుండి కాశ్మీరు సమస్య విషయములో భారతదేశము యిదే దృక్పథాన్ని అవలంబించుచున్నది; యిక ముందుగూడా, కాశ్మీరుపై భారతదేశానికిగల సార్వభౌమాధికారాన్ని గురించి చర్చలు జరుగడానికి వీలులేదు.

భారతదేశానికి పాకిస్తాన్ భూభాగాలమీద హక్కు లేనట్లే పాకిస్తాన్‌కు గూడా భారతదేశపు భూభాగాల మీద హక్కులేదను విషయాన్ని పాకిస్తాన్ గుర్తించవలెనని, రెండు దేశాలు యథాతథముగా ఉండవలెనని ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి వివరించినారు. ఒకసారి పాకిస్తాన్ గమనకయీ అంశాన్ని గుర్తించినట్లయితే భారత–పాకిస్తాన్ సంబంధాలను మొత్తముగా, అనగా సరిహద్దుల స్థిరీకరణ, నదీజలాలు, శరణార్థులు తదితర సమస్యలను గూర్చి విశాల ప్రాతిపదిక మీద చర్చలు జరుపవచ్చునని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి రాజ్యసభ ప్రసంగములో విశద పరచినారు. శ్రీ శాస్త్రి వెల్లడించిన యీ అభిప్రాయము నూటికి నూరు పాళ్ళు సవ్యమైనది; అయితే మన ప్రధాన మంత్రి అభిప్రాయపడినట్లు యెక్కడ చర్చలు జరుగవలెనన్నప్పటికిని మొట్టమొదట పాకిస్తాన్ యుద్ధవిరమణను గౌరవించడము, అతిక్రమణలను ఆపడము అన్నిటికంటె ముఖ్యము.

—....

కేంద్ర సంగీత-నాటక అకాడమీచే 11 మంది కళాకారులకు అవార్డులు

న్యూఢిల్లీ, నవం 25

కేంద్ర సంగీత నాటకఅకాడమీ పదకొండుమంది కళాకారులకు బహుమతులను ప్రకటించిరి. వీరిలో ఐదుగురికి 1964-65కుగాను అకాడమీ ఫెల్లోషిప్పులను ఇస్తారు. ఈ అవార్డులలో నాట్యానికి మూడు బహుమతులను, నాటకం సంగీతాలకు చాలగు బహుమతులను ప్రదానం చేస్తున్నారు.

నాట్యం:-గురుకోపినాథ్ (కథకలి) గురుదీన్ విన్యా (మణిపురి) శ్రీ చొక్కలింగంపిల్లై (భరత నాట్యంలో శిక్షకులు).

నాటకం:-శ్రీ అరవిందాక్షమీనన్ (మళయాలంలో నటనకు) శ్రీ కృష్ణచంద్ర భట్టాచార్జీ (సంస్కృతంలో నటనకు) శ్రీ మూల్జీభుషాల్ నాయక్ (గుజరాతీలో నటనకు) శ్రీ ఉపేంద్రనాథ్ "అశ్క్", (హిందీలో నాటక రచన)

సంగీతం:-శ్రీ మతి హీరాబాయ్ బరోడేకర్ (హిందూస్తానీ గాత్రం) పండిట్ సఖారామ్ (హిందూస్తానీ వాద్య సంగీతం, పఖవాజ్), శ్రీ మతి టి. బృంద (కర్నాటక్ గాత్రసంగీతం), శ్రీ టి.ఎన్. మహాలింగం (కర్నాటక్ వాద్యసంగీతం, వాయులిన్).

డాక్టర్ డి. జి. వ్యాస్, శ్రీ దిలీప్ కుమార్ రాయ్ (పొఫెసర్ జి. హెచ్. రనడే, శాకూర్ బై దేవసింగ్, శ్రీ వినాయక్ రావ్ పట్వర్ధన్‌కు ఫెలోషిప్పులు యివ్వబడినాయి.

డిసెంబరు 24న న్యూఢిల్లీలో జరిగే ఒక ప్రత్యేక కార్యక్రమంలో కళాకారులకు రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ ఈ బహుమతులనూ, ఫెలోషిప్పులనూ బహూకరిస్తారు.

క్రిమి సంహారక ఔషధాల ఉత్పత్తి

కర్మాగారం అభివృద్ధికి పథకం

న్యూఢిల్లీ, నవం 25

క్రిమి సంహారకఔషధాలతయారు చేసే కర్మాగారం (హిందుస్థాన్ ఇన్సెక్టిసైడ్స్) అభివృద్ధిపరచే పథకాన్ని కాబినెట్ ప్రభుత్వం ఆమోదించింది. ఈ కర్మాగారానికి ఢిల్లీలోనూ, అల్వాయిలోనూ, రెండు విభాగాలున్నాయి. మలేరియా నిర్మూలన కార్యక్రమము కొరకు ఈ విభాగాలు ఒక్కొక్కటి యేడాదికి పత్తొమ్మిదువందల టన్నులు డి.డి.టి ని ఉత్పత్తిచేస్తున్నాయి.

ప్రభుత్వం ఆమోదించిన ఈ పథకం ప్రకారం అల్వాయిలోని (కేరళ) విభాగంలో మూడువేల టన్నులు "బెంజీన్ హెక్సాక్లోరైడ్" తయారు చేయటానికి కొత్తగా యంత్ర సముదాయాన్ని యేర్పాటు చేస్తారు. ఈ పథకము ప్రకారం ఢిల్లీలోని విభాగం అదనముగాపథ్నాలుగువందలటన్నులు డి.డి.టి ని తయారుచేయగలదు.

ఈ అభివృద్ధి కార్యక్రమాల క్రింద సుమారు రూ. 1 కోటి 50 లక్షలు ఖర్చవుతుందని అందనా. ఈ కంపెనీ వసరులనుంచే ఈ డబ్బును సమకూరుస్తారు.

క్రిమి సంహారక ఔషధాల ఉత్పత్తి

కర్మాగారం అభివృద్ధికి పథకం

న్యూఢిల్లీ, నవం 25

క్రిమి సంహారకఔషధాలతయారు చేసే కర్మాగారం (హిందుస్థాన్ ఇన్సెక్టిసైడ్స్) అభివృద్ధిపరచే పథకాన్ని కాబినెట్ ప్రభుత్వం ఆమోదించింది. ఈ కర్మాగారానికి ఢిల్లీలోనూ, అల్వాయిలోనూ, రెండు విభాగాలున్నాయి. మలేరియా నిర్మూలన కార్యక్రమము కొరకు ఈ విభాగాలు ఒక్కొక్కటి యేడాదికి పత్తొమ్మిదువందల టన్నులు డి.డి.టి ని ఉత్పత్తిచేస్తున్నాయి.

ప్రభుత్వం ఆమోదించిన ఈ పథకం ప్రకారం అల్వాయిలోని (కేరళ) విభాగంలో మూడువేల టన్నులు "బెంజీన్ హెక్సాక్లోరైడ్" తయారు చేయటానికి కొత్తగా యంత్ర సముదాయాన్ని యేర్పాటు చేస్తారు. ఈ పథకము ప్రకారం ఢిల్లీలోని విభాగం అదనముగాపథ్నాలుగువందలటన్నులు డి.డి.టి ని తయారుచేయగలదు.

ఈ అభివృద్ధి కార్యక్రమాల క్రింద సుమారు రూ. 1 కోటి 50 లక్షలు ఖర్చవుతుందని అందనా. ఈ కంపెనీ వనరులనుంచే ఈ డబ్బును సమకూరుస్తారు.

పాకిదాడి మూలంగా దెబ్బతిన్న చెహర్తా ప్రాంతం

శీఘ్రంగా గృహపునర్నిర్మాణం

అమృత్‌సర్, నవం 25

పాక్ విమానదాడిమూలంగా జాగా దెబ్బతిన్న అమృత్‌సర్ సివార్లలోని చెహర్తా ప్రాంతంలో దుకాణాలు, గృహాల పునర్నిర్మాణం అతిశీఘ్రంగా కొనసాగుతోంది. భారత- పాకిస్తాన్ దేశాల మధ్యకాల్పుల విరమణ ఒప్పందము కొద్దిగంటలలో అమలులోకి వస్తుందనగా పాక్ విమానాలు అన్యాయముగా కేవలం పౌరులు నివసించే ప్రాంతాలపై బాంబులు వేశాయి. భారత సైనికుల చేతిలో చావు దెబ్బతిన్న పాకిస్తాన్ ఉక్రోశం పట్టలేక ఆమాయికత్వానికి దిగింది., పాక్ విమానాలు సెప్టెంబరు 23వ తేదీన పట్టపగలు మిట్టమధ్యాహ్నం కార్మికుల వాడపై బాంబులువేశాయి. ఈవిమానదాడి మూలముగా 54 గురు కార్మికులు మరణించారు. ఇంకా అనేకమంది గాయపడ్డారు. సుమారు వంద ఇండ్లు ధ్వంసం అయ్యాయి. ఇది కేవలం పిరికిపందలు చెయ్యవలసిన పని. పాకిస్తాన్ ఇంత అక్రమంగా విమానదాడులుజరిపినా ప్రజలు భయ ప్రాంతులు కాలేదు. ప్రతిఘటనకయి కంకణధారులయిన ప్రజల దృఢ సంకల్పం ఏమాత్రం సడలలేదు.

పంజాబు రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి ప్రజలకు అవసరమయిన సహాయము వెంటనే అందచేసింది. అనేక మంది కార్మికులు, పౌరులు ఈ ప్రాంతములో గృహాల పునర్నిర్మాణం చురుగ్గా కొనసాగిస్తున్నారు. కూలిపోయిన ఇండ్లలోంచి మట్టి, రాళ్లు అవతలకు చేరవేసి రెండువారాలలో ఇండ్లు తిరిగి కట్టడం ప్రారంభించారు. కొన్నిగృహాల నిర్మాణం ఇప్పటికే పూర్తి అయింది. మిగతా గృహాల నిర్మాణంకూడా ఒకటి రెండు వారాలలో పూర్తి అవుతుంది.

ధ్వంసమయిన ఇండ్లన్నీ తిరిగి కడుతున్నారు, కాని ఒక్కఇల్లు మాత్రము తిరిగి కట్టడంలేదు. పాక్ అత్యాచారాలకు ప్రజలనిదర్శనముగా, అమాయక ప్రజలు గురియైన ఘోర విపత్తుకు శాశ్వతస్మృతి చిహ్నముగా ఈ ఒక్క భవనం ఇలాగే వుండిపోతుంది. ఈ భవంతిని ఇలావదలివెయ్యడానికి కారణం ఉన్నది. పాక్ విమానాలు వేసిన బాంబుల మూలముగా ఈఇల్లు ధ్వంసం అయ్యింది. ఇంట్లోఉన్న మనమ్యులందరూ ఒకపసిపిల్లతప్ప చనిపోయారు. అందరూ పోగా ముక్కుపచ్చలారని మూడేండ్ల బాలిక నరనాళాన మైపోయిన ఈ ఇంటిని వారసురాలుగా చిహ్నించింది. తనకు జరిగిన అన్యాయం గురించిగానీ, తన బాధ గురించిగానీ చెప్పుకోలేని మాటలుకూడా సరిగారాని ఈ పసిపిల్ల ఇల్లేం కట్టుకొంటుంది.

... —

ప్రతి సంవత్సరం మహిళా రచయితకు సన్మానం

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 25

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ తెనుగుమహిళా రచయితల సలహా సంఘమువారు ప్రతి సంవత్సరం మహిళా రచయితల్లో ప్రశంసనీయమైన ఒకరచయితను గౌరవించాలని కార్యనిర్వాహక బోర్డువారికి సిఫార్సు చేశారు. ఈ సిఫార్సును కార్యనిర్వాహక బోర్డువారు 1965 అక్టోబర్ నెలలో వారి సమావేశములో ఆమోదించారు.

ఈ తీర్మానంద్వారా మహిళా రచయితల సలహాసంఘం సభ్యులతో సంప్రదించి విజయవాడ వాస్తవ్యురాలు ప్రముఖ తెనుగుకవి, నాట్య, కథల రచయితఅయిన శ్రీమతి గుడిపూడి ఇందుమతిదేవిని 1965 సంవత్సరానికి గౌరవించాలని తీర్మానించబడింది.

ఈ రచయిత 1890లో జన్మించింది. ఇంతవరకు 15 గ్రంథాలను రచించింది. "లక్షణా పరిణయం" అను పద్యకావ్యంచూడా ఈమె రచించిన గ్రంథములలో ఒకటి.

1966 జనవరిలో జరుగనున్న అకాడమీ వార్షికోత్సవ సమావేశ సందర్భాన ఒక ప్రత్యేక సమావేశ మేర్పాటుచేసి ఆమెకు 1116 రూపాయలు ఒకరజత సరస్వతీ విగ్రహము బహూకరించి ఆమెను గౌరవించ నిర్ణయించబడింది.

—....

46 మంది ఢిల్లీ కాంగ్రెస్ కౌన్సిలర్లు

రాజీనామా చేయుటకుసంసిద్ధత

న్యూఢిల్లీ, నవం 25

ఢిల్లీ ప్రాంతానికి ప్రభుత్వం ఏర్పరచదలచే పాలనా వ్యవస్థకు తమఆక్షేపణను తెల్పుతూ ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు మీర్ ముస్తాఖు అహ్మద్‌కు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు 46 మంది తమ రాజీనామాల అందచేశారు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 78 మంది కాంగ్రెసు సభ్యులున్నారు.

ఆరునెలల వరకూ నిలవవుండే పాలు

ఇంతవరకు 1,00,000 గాలనులు అమ్మకం

లండన్, నవంబర్ 25

రిఫ్రిజిరేటర్‌లో భద్రం చేయవలసిన అవసరం లేకుండానే ఆరునెలల వరకూ చెడిపోకుండానిలవచేసేపాలను బిటిష్ సంస్థ ఒకటి ఎనిమిది నెలల కిందట మార్కెట్‌లో ప్రవేశపెట్టినది. ఇంతవరకూ ఈ రకంపాలు 1,00,000 గాలనులు అమ్మకమైనవి. ఇందుమూలకి 80 వరకులు విదేశాలకు ఎగుమతి అయినవి. లిబియా, వెస్టిండీస్‌వంటి కొన్ని దేశాలకు ఈపాలు చిడవకుండా పట్టయి అవుతున్నవి-

ఈపాలను శుద్ధిచేసే పద్ధతినితెలియజేయవలసినదిగా కోరే అభ్యర్థనలు 50 దేశాలనుంచి వచ్చినవి, విదేశాలలో పర్యటనకు వెళ్ళే బిటిష్ విశ్వవిద్యాలయ విద్యార్థులూ పాఠశాల విద్యార్థులూ తమతో యీ పాలను తీసుకు వెళుతున్నారు. 16 నౌకాయాన సంస్థలుఈపాలను వాడుకున్నవి

రెండు సెకండ్లలో పాలను 100 డిగ్రీల శంకాంశానికి వేడిచేసి మళ్ళీ త్వరగా చల్లార్చుతారు. మామూలు పాలధరకంటే ఈ పాలధర ఎక్కువ కాదు రుచిలో మార్పేమీ ఉండదు.

పిటిషన్ల సంఘానికి ఎస్. జి. ఓ. ల పిటిషన్

హైదరాబాద్, నవంబరు 25

డిప్యూటీ స్పీకర్, పిటిషన్ల సంఘ చైర్మన్ శ్రీ భానుదేవనాయక్ నిన్నటి దినము రాష్ట్ర ప్రభుత్వ వాణిజ్య శాఖ ఉద్యోగులు తమఇబ్బందుల నివారణ నిమిత్తం సమర్పించుకొన్న పిటిషన్‌పై తమ సంఘ నివేదికను శాసన సభకు అందజేశారు.

వారి కనీసపు అవసరాలు: (1) మద్రాసు ప్రభుత్వపు కరువు భత్యముతో సమానముగా తమకు గడచిన కాలానికి కూడా కలిపి అనగా 1964 అక్టోబరు నుండి కరువు భత్యం ఇవ్వాలని (2) ప్రత్యేక నగర కాంపన్ సేటరీ అలవెన్సు, (3) పే కమిషన్‌లో వారికి ప్రాతినిధ్యం వుండాలని.

వీరి పిటిషన్ సభ్యులందరికీ కూడా పంపబడునని ఆయన తెలియజేశారు.

విశాఖపట్నం నగర అభివృద్ధి కార్యక్రమాలు

గ్రాంటు మంజూరికి నగర కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాదు, నవం 26

విశాఖపట్నం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యస్. సూర్యారావు రాష్ట్ర గవర్నర్‌ను, ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని, పురపాలకశాఖా మంత్రి శ్రీ చెంచు రామానాయుడిని మొన్నటి దినము కలిశారు.

ఈ సందర్భంలో ఆయన విశాఖపట్నం నగరాభివృద్ధి అత్యవసరంగా కావాలని మన ప్రధాని హైదరాబాద్, విశాఖపట్నాలను సందర్శించినప్పుడు దీనికిగాను 10 కోట్ల రూపాయలు గ్రాంటు మంజూరు చేయవలసిందిగా ఆయన్ను అభ్యర్థించాలని వారికి విజ్ఞాపించారు.

ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి విశాఖపట్నం కాని పరిసరాలను అభివృద్ధి పరచుటకు అంచనాలను పంపాలని కోరగా వాటిని పంపడమైందని అందులకు 36 కోట్ల రూపాయలు కావలసి వస్తుందని ఆయన ముఖ్యమంత్రికి తెలిపారు.

మూడవ ప్రణాళికలో ప్రణాళికా బృందంవారు విశాఖపట్నాన్ని కూడా నగరాభివృద్ధి కార్యక్రమాలకుగాను కలకత్తా, ఢిల్లీ, బొంబాయి మొదలగు పెద్ద పట్టణాలతో చేర్చారని కూడా ఆయన ముఖ్యమంత్రి గుర్తుకు తెచ్చారు.

....

నెహ్రూ స్మారకనిధికి పౌ 50,000 ల విరాళం

బిటిషు ప్రభుత్వం ఇస్తుంది

లండన్, నవంబరు 25

నెహ్రూ స్మారకనిధికి బిటిషు ప్రభుత్వం పౌ 50,000 ల విరాళం ఇస్తుంది. కామన్స్ సభలో యీ సంగతి ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డు విల్సన్ ప్రకటించి, శ్రీ నెహ్రూకు జోహారులు అర్పించారు. ఇట్లా చెప్పినారు:

"బిటిష్‌కు స్నేహితుడు, భారతదేశంలో మత ప్రసక్తిలేని ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాత, ఆధునిక కామన్ వెల్త్ నిర్మాతకి; మనుగడకూ దూరదృష్టితో పరిపాలన పడిన ప్రపంచ రాజకీయవేత్త అవహర్‌లాల్ నెహ్రూ పట్ల మన గౌరవానికి ఈ విరాళం చిహ్నం.

